క్లుప్తంగా

వైవీ సుబ్బారెడ్డికి అభినందనలు



వైవీ సుబ్బారెడ్డికి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలియజేస్తున్న జెడ్పీటీసీ డాక్టర్ వెంకటలక్ష్మి దంపతులు

జి.మాడుగుల: వైవీ సుబ్బారెడ్డి రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణస్వీకారం చేసి మొదటి సారిగా విశాఖపట్నం విచ్చేసిన సందర్భంగా వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షురాలు, జెడ్పీటీసీ డాక్టర్ మత్స్యరాస వెంకటలక్ష్మి, దంపతులు పుష్పగుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఘనంగా ఇఫ్తార్ విందు



మసీదులో ఇఫ్తార్ విందు

రాజవొమ్మంగి: స్థానిక రెహమానియా మసీద్‌లో ఆదివారం రాత్రి ఇఫ్తార్ విందును మసీదు పెద్దలు ఘనంగా ఏర్పాటు చేశారు. స్నేహితులు, గ్రామస్తులు, కుటంబసభ్యులు అన్ని వర్గాల వారిని ఆహ్వానించారు. మత గురువు హుస్సేన్ ఆధ్వర్యంలో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.మహ్మద్ ప్రవక్త ప్రవచనాలను చదివి వినిపించారు. రంజాన్ మాసం సందర్భంగా పిల్లలు పెద్దలు ఆనందంగా గడిపారు. పేదలకు దానాలు ఇచ్చి వారిని సంతృప్తి పరచారు. సభ్యులు బాజీ, అబ్దుల్ వహాబ్, హైదర్, సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత ఎన్నికలకు సహకరించండి



పనసపల్లిలో గిరిజనులతో సమావేశమైన సీఐ అప్పలనాయుడు, ఎస్ఐ అప్పలసూరి

గూడెంకొత్తవీధి: రానున్న సార్వత్రిక ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో పూర్తి చేయాలని ఇందుకు గిరిజనులంతా తమ పోలీసు శాఖకు సహకరించాలని గూడెంకొత్త వీధి సీఐ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని మారుమూల గ్రామాల్లో ఆయన ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో సమావేశమయ్యారు. ఎన్నికల్లో సంఘ విద్రోహక శక్తులకు ఆశ్రయం ఇవ్వవద్దన్నారు. ఎటువంటి సమాచారం ఉన్నా తమకు అందజేయాలన్నారు. గ్రామాల్లో ఏవైనా సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు గిరిజనుల భాగస్వామ్యం అవసరమన్నారు. ఎస్ఐ అప్పలసూరి, సిబ్బంది ఉన్నారు.

మే 5 నుంచి మత్స్యమాడుగులమ్మ ఉత్సవాలు



ఉత్సవ కమిటీ సభ్యులు

జి.మాడుగుల: మత్స్యమాడుగులమ్మ జాతర మహోత్సవాలు ఘనంగా నిర్వహించటానికి గ్రామ పెద్దలు నిర్ణయించారు. మే నెల 5 నుంచి 7వ తేదీ వరకు జరిగే ఉత్సవాలకు సన్నాహాలు చేస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా ఉత్సవ కమిటీ ఎన్నిక జరిగింది.

ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా మత్స్యరాస వరహా రాజు, ప్రధాన కార్యదర్శులుగా మత్స్యరాస రామరాజు, మళ్ల గిరిధర సత్యసాయి, గౌరవ అధ్యక్షుడిగా మాజీ మంత్రులు మత్స్యరాస బాలరాజు, మణికుమారి, జెడ్పీటీసీ సభ్యులు డాక్టర్ వెంకటలక్ష్మి, మత్స్యరాస రామచంద్రరాజు, భగవాన్‌రాజు, బొజ్జా అర్జునరావు, వానపల్లి కృష్ణారావు, సుబేర్, సుల్తాన్, ఉపాధ్యక్షులుగా సీహెచ్.వెంకటరమణ, అరుణ్‌కుమార్, వడ్డాది శ్రీనివాసరావు, తలారి సత్యనారాయణ, కొండబాబు, అమీర్, జాన్, గణేష్, కోశాధికారిగా ఎం.రామకృష్ణ రాజు తదితరులు ఎన్నికయ్యారు. ఉత్సక కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ అమ్మవారి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.



జి.మాడుగులలో ఆరోగ్య ఉప కేంద్రం, రైతు భరోసా కేంద్ర భవనాలు



కలెక్షన్ సెంటర్ భవనం

ఊరు మారింది

జి.మాడుగుల... అభివృద్ధిలో భళా

జి.మాడుగుల : టీడీపీ ప్రభుత్వం హాయంలో గిరిజనులు తాగునీటి డ్రైనేజీ, గ్రామాల్లో అధ్వాన రోడ్లుతో అవస్థలు పడేవారు. ప్రభుత్వ సేవలందక తీవ్ర ఇబ్బందులు పడేవారు.ప్రతీ పనికి జన్మభూమి కమిటీలు ఉండేవి. రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోనికి రావటం, ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన ఆదివాసీ గ్రామాల్లో అభివృద్ధి పథంలో పరుగులు తీస్తున్నాయి. గ్రామ సచివాలయం ఏర్పాటు చేసి గ్రామ వలింటీర్ వ్యవస్థతో గిరిజన గ్రామాల్లో ప్రభుత్వ సేవలు అందుబాటులోనికి తెచ్చారు.అవినీతి రహితంగా, ఎటువంటి మధ్యర్తిత్వం లేకుండా సేవలను ప్రజల చెంతకు చేర్చడంతో గిరిజనులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. జి.మాడుగుల-1సచివాలయంలో పరిధిలో గల 15గ్రామాలు ఉన్నాయి.గత పాలకుల నిర్లక్ష్యం వలన ఆయా గ్రామాల్లో సమస్యలతో ప్రజల సతమతమవుతుండేవారు. కనీస అబివృద్ధికి నోచుకోలేదు. వైఎస్సార్‌సీపీ అధికారంలోని రాగా ఈ ప్రాంతం అభివృద్ధి చెందింది. ప్రజా సమస్యలు పరిష్కారమయ్యాయి. పంచాయతీ కేంద్రంలో సచివాలయం ద్వారా అందరికీ ప్రభుత్వ సేవలు అందుతున్నాయి. డీబీటీ ద్వారా 928మందికి లబ్ధిదార్లుకు రూ.4,69,459.45కోట్లునేరుగా లబ్ధిదార్ల బ్యాంకు ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసింది. దీంతో ప్రతీ ఒక్క కుటుంబం మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారు. గ్రామాల్లో సీసీ రోడ్లు, కుళాయిలు ఏర్పాటు, గ్రామాల్లో డ్రైనేజీ సదుపాయం, ప్రజావసరాలకు తాగునీటి బోర్లు ఏర్పాటు చేశారు. రైతు భరోసా కేంద్రం ఏర్పాటు చేసి సకాలంలో రైతులకు విత్తనాలు ఎరువులు, ఇతర సేవలు అందిస్తున్నారు. వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటు చేసి ప్రజలుకు వైద్య సేవలు అందుబాటులోనికి తెచ్చారు. గ్రామ సచివాలయం-1 పరిధిలో 18 గ్రామాల్లో ప్రజలకు అభివృద్ధి పనులు అందుబాటులోనికి వచ్చాయి.



జి.మాడుగుల-1 గ్రామ సచివాలయ భవనం



చెక్కరాయిలో నిర్మించిన సీసీ రోడ్డు



గున్నమామిడిలో ఏర్పాటు చేసిన కుళాయిలు

జి.మాడుగుల-1సచివాయలంలో పరిధిలో సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిపొందిన వివరాలు

పథకం	లబ్ధిదారులు	జమ అయిన నగదు
అమ్మవొడి-	338	రూ.1,45,60,000
వైఎస్సార్ రైతు భరోసా	612	రూ.2,77,01,300
జగనన్న విద్యాదీవెన	120	రూ.17,96,980
వైఎస్సార్ ఫించన్లు	486	రూ.4,64,60,750
వైఎస్సార్ ఆసరా	87	రూ.9.54,122
వైఎస్సార్ ఆరోగ్యశ్రీ	57	రూ.16,83,302
వైఎస్సార్ బీమా	16	రూ.27,20,000
వైఎస్సార్ చేయూత	227	రూ.92,43,750

సచివాలయం పరిధిలో జరిగిన అభివృద్ధి పనులు

- గ్రామ సచివాలయ భవనం రూ.40 లక్షలు
- ఆరోగ్య ఉప కేంద్రం భవనం 15 లక్షలు
- కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ రూ.3 లక్షలు
- కలెక్షన్ సెంటర్ భవనం (అటవీ ఉత్పత్తులు నిల్వకు) రూ.15 లక్షలు
- ఆరు గ్రామాల్లో సీసీ రోడ్లు రూ.1 కోటి
- తాగునీటి సదుపాయం -10 బోర్లు, వాటర్‌ట్యాంకులు రూ.20 లక్షలు
- డ్రైనేజీ సదుపాయం (రెండు గ్రామాల్లో) రూ.40 లక్షలు
- జెడ్పీ నిధులతో డ్రైనేజీలు రూ.16 లక్షలు
- లంగిపట్టు గ్రామానికి తారురోడ్డు రూ.60 లక్షలు

రహదారికి మోక్షం



మా గ్రామంలో గత టీడీపీ ప్రభుత్వం హయాంలో కనీస అభివృద్ధి పనులు జరగలేదు. గ్రామంలో వీధి రోడ్లు సమస్య ఉంది. వర్షాకాలంలో బురదమయంగా ఉండడం వలన నడవటానికి ఇబ్బందులు పడేవారం. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత గ్రామంలో సీసీ రోడ్లు వేయించారు, గ్రామస్తుల సమస్య పరిష్కరమైంది.

– శిరగం నారాయణమ్మ, బూసుపల్లి, జి.మాడుగుల

తాగునీటి సమస్య తీరంది



గున్నమామిడి గ్రామంలో ప్రజలంతా తాగునీటి కోసం చాలా ఇబ్బందులు పడుతుండేవారం, గత ప్రభుత్వానికి, అధికారులకు చాలాసార్లు మంచినీరు కోసం వినతులిచ్చాం. కానీ పని జరగలేదు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత మళ్లీ తాగునీటి కోసం అధికారులు, సర్పంచ్‌లకు తెలియజేసాం. వెంటనే మంచినీటి పథకం నిర్మించి కుళాయిలు ఏర్పాటుతో మంచినీరు ఏర్పాటు చేశారు.

– మర్రి రాధ, గున్నమామిడి, జి.మాడుగుల

శరవేగంగా అభివృద్ధి



సచివాలయం పరిధిలో ప్రజా సంక్షేమంతో పాటు అభివృద్ధి పనులు చేపట్టాం. అన్ని గ్రామాల్లో తాగునీటికి బోర్లు ఏర్పాటు, సీసీ రోడ్లు , డ్రైనేజీల నిర్మాణం పనులు చేపట్టాం. అటవీ ఉత్పత్తులు నిల్వ చేసుకొని ధర వచ్చినప్పుడు విక్రయించకోవటానికి కలెక్షన్ సెంటర్ భవనం నిర్మాణం చేపట్టాం. అవినీతి రహిత, మధ్యవర్తిత్వం లేని పాలనతో శరవేగంగా అభివృద్ధి జరిగింది.

-కిముడు రాంబాబు, సర్పంచ్, జి.మాడుగుల

సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించుకోవాలి

చింతపల్లి రూరల్: గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు పరిరక్షించుకోవాలని జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య అన్నారు. మండలంలో గొందిపాకల్లో గ్రామ దేవత నూకాంబికా తీర్థ మహోత్సవాలు శనివారంతో ముగిశాయి.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జెడ్పీ నిధులతో గ్రామంలో స్టేజీ నిర్మాణానికి కృషి చేసిన జెడ్పీటీసీ పోతురాజు బాలయ్యను స్థానికులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ ఆదివాసులు విభిన్న ఆచారాలు, కట్టుబాట్లుతో గ్రామదేవత జాతరను నిర్వహిస్తారన్నారు. ఆదివాసీ కట్టుబాట్లును తరలకు తెలియజేయాల్సిన భాద్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు . గ్రామస్తుల సహకారంతో అమ్మవారి ఉత్సవాలు వైభవంగా జరగడం ఆనందంగా ఉందన్నారు, గ్రామస్తుల సహకారం ఎల్లప్పుడు ఉంటే మరిన్ని కార్యక్రమాలు చేయడానికి కృషి చేస్తానన్నారు. సర్పంచ్ వరలక్ష్మి ,గ్రామస్తులు వెంకటరమణ, యశ్వంత్, రామారావు, గంగరాజు, అబ్బాయి నాయుడు, తదితరలు పాల్గొన్నారు.

గిరిజన చట్టాల పరిరక్షణే ధ్యేయం

అరకులోయ రూరల్: మండలంలోని బస్కి పంచాయతీలో సీపీఎం అరకు పార్లమెంట్ అభ్యర్థి పాచిపెంట అప్పలనర్స ఆదివారం ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన చట్టాల పరిరక్షణే ధ్యేయంగా పార్టీ పనిచేస్తోందన్నారు. సీపీఎంకు అండగా నిలవాలని కోరారు. నాయకులు గంగరాజు, బాలదేవ్, రామారావు, దశరథ్ తదతరులు పాల్గొన్నారు.

నేడు నూకాలమ్మతల్లి జాతర



సాక్షి, పాడేరు : కొత్త మావాస్యతో సోమవారం నూకాలమ్మతల్లి జాతరను జిల్లా వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించేందుకు భక్తులు తగిన ఏర్పాట్లు పూర్తి చేశారు. అనంతగిరి, అరకులోయ, హుకుంపేట, పాడేరు, జి.కే.వీధి, కొయ్యూరు మండలాలతో పాటు చింతూరు, రంపచోడవరం ప్రాంతాల్లోనూ నూకాలమ్మతల్లి ఆలయాలున్నాయి. ఈ ఏడాది కూడా మూడు రోజుల జాతరలను ఇప్పటికే ప్రారంభించారు. పాడేరు మండలంలోని చింతలవీధి, మలకపాలం, 12వమైలు రాయి జంక్షన్, కక్కి,సలుగు వంటిపాక ప్రాంతాల్లో నూకాలమ్మతల్లి పండగను ఘనంగా నిర్వహించనున్నారు.

పేదల అభ్యున్నతే జగనన్న ధ్యేయం

ఎమ్మెల్సీ అనంత ఉదయభాస్కర్



చొక్కనపల్లిలోని మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అనంతబాబు

వీఆర్ పురం: రాష్ట్రంలో అన్ని వర్గాల వారు సుఖ సంతోషాలతో నిశ్చింతగా బతకాలన్నదే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆకాంక్ష అని ఎమ్మెల్సీ అనంత ఉదయభాస్కర్ అన్నారు. మండలంలోని శ్రీరామగిరి, రాజుపేట, రేఖపల్లి, వడ్డిగూడెం పంచాయతీల్లో ఆదివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత టీడీపీ హయాంలో పింఛన్ పొందాలంటే కార్యాలయాల చుట్టూ, జన్మభూమి కమిటీల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వచ్చేదన్నారు. కానీ నేడు వైఎస్సార్‌సీపీ పాలనలో వలంటీర్ ద్వారా ఇంటి వద్దకు పింఛన్ పంపిణీ జరుగుతుందన్నారు. వీఆర్ పురం మండలంలో ఈ ఐదేళ్లలో ప్రభుత్వం సంక్షేమ పథకాల ద్వారా నేరుగా లబ్ధిదారుల ఖాతాలకు రూ.130 కోట్ల మేరకు పైగా నగదు జమ చేసిందన్నారు.మండల వ్యాప్తంగా 3,695 మందికి పింఛన్లు, 504 మంది గిరిజన రైతులకు 1350 ఎకరాల కొండపోడు భూములకు పట్టాలు అందించినట్ల చెప్పారు. రాజుపేట సచివాలయ పరిధిలో 2300 మంది లబ్ధిదారులకు రూ.15.35కోట్లు సంక్షేమానికి అందించినట్లు చెప్పారు. వడ్డిగూడెం సచివాలయ పరిధిలో 2800 మంది లబ్ధిదారులకు రూ.15 కోట్లు, రేఖపల్లి సచివాలయ పరిధిలో 2600 మంది లబ్ధిదారులకు రూ.12.70 కోట్లు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి జమచేసినట్లు స్పష్టం చేశారు.రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి రంపచోడవరం ఎమ్మెల్యే అభ్యర్థి నాగులపల్లి ధనలక్ష్మి, ఎంపీ అభ్యర్థి గుమ్మ తనుజారాణిలను అత్యధిక మెజార్టీతో గెలిపించి జగన్‌మోహన్‌రెడ్డిని సీఎంని చేయాలని కోరారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు, మాజీ కన్వీనర్ పాడియం గోపాల్, జేసీఎస్ మండల ఇన్‌చార్జి బొడ్డు సత్యనారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాచర్ల గంగులు, వ్యవసాయ శాఖ సలహా మండలి సభ్యుడు ముత్యాల శ్రీనివాస్, నాయకుడు ముత్యాల మురళి, ఎస్సీఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు చిక్కాల బాలు, వైస్ ఎంపీపీ ముత్యాల గంగాభవాని, ఎంపీటీసీలు బంధం విజయలక్ష్మి,, సర్పంచులు పిట్టా రామారావు, ముట్ల బాలరాజు, సోడె వడ్డానపు శారద, బంధం జయ, నాయకులు కాంతారావు, బాలరాజు, నరేష్, బాలాజీ, ఉమామహేశ్వరరావు, గౌతమ్, జయరాజ్ లక్ష్మణరావు, ప్రశాంత్, కన్నారావు, రాజేష్, నాగేశ్వరరావు, సాయి, రాము, రామకృష్ణ, చినరాజారావు, శ్రీను, ముత్యాలరావు, మరిడి, సీతారాం, కొండ, ముత్యాలరావు, రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

జగనన్నకే మళ్లీ పట్టం కడదాం

అరకు ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యలింగం



పార్టీ శ్రేణులతో ప్రచారం చేస్తున్న అరకు ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యలింగం

ముంచంగిపుట్టు: గ్రామాల్లో జగనన్న చేసిన సంక్షేమం, అభివృద్ధికే మళ్లీ పట్టం కట్టాలని వైఎస్సార్ సీపీ అరకు ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యలింగం అన్నారు. మండలంలోని అత్యంత మారుమూల బూసిపుట్టు, బాబుశాల, కుమడ పంచాయతీల్లో పలు గ్రామాల్లో అరకు ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యలింగం, మండల వైఎస్సార్‌సీపీ నేతలు ఆదివారం మేము సిద్ధం మా బూత్ సిద్ధం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేసిన సంక్షేమాన్ని వివరించి, ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అరకు ఎంపీగా తనూజరాణి, అరకు ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యలింగం మాట్లాడుతూ సంక్షేమ సారథి జగనన్న ప్రజల మనస్సుల్లో సుస్థిర స్థానం ఏర్పర్చుకున్నారన్నారు. ప్రతి పేదవాడికి మరింత సంక్షేమం, మరింత అభివృద్ధి కోసం జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలన్నారు. ఎంపీపీ సీతమ్మ, వైస్ ఎంపీపీ భాగ్యవతి, మండల పార్టీ అధ్యక్షుడు పాంగి పద్మారావు, జేసీఎస్ జిల్లా కో-ఆర్డినేటర్ జగబంధు, సర్పంచులు రమేష్, బాబూరావు, ముక్తమ్మ, రాజమ్మ, బంగారమ్మ, ఎంపీటీసీలు రాములమ్మ, పార్వతమ్మ, నేతలు అప్పారావు, రాంప్రసాద్, తిరుపతి, సుందరరావు ,జగబంధుకే శవరావు,మంగళన్న,పులిరాజు,దాసు, రామకృష్ణ, రమేష్, జగన్నాథం, త్రినాథ్, ధనుర్జయ్, అర్జున్‌తో పాటు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.



బాబుశాలలో గ్రామస్తులతో అరకు ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యలింగం

అరకులోయ రూరల్: మండలంలోని చినలబుడు పంచాయతీ తురయిగుడ, కర్రాయిగుడ గ్రామాల్లో అరకు ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యలింగం ఆదివారం ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి సీఎం జగనన్న పాలనలో ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు. ఈ సందర్భంగా మత్స్యలింగం మాట్లాడుతూ దశాబ్దాల తరబడి ఏ ప్రభుత్వం చేయని అభివృద్ధి జగనన్న ఐదేళ్ల పాలనలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిందన్నారు. శివారు గ్రామాల్లోనూ అభివృద్ధి జరిగిందన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి మద్దతు పలికి జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేయాలని కోరారు. ఫ్యాన్ గుర్తుకు రెండుసార్లు ఓటు వేసి అరకు ఎంపీ అభ్యర్థి తనూజరాణి, ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యలింగం గెలిపించాలని గ్రామస్తులను అభ్యర్థించారు. టీడీపీ, ఇతర పార్టీల మోసపూరిత మాటలు నమ్మవొద్దన్నారు. వైఎస్సార్‌సీపీకీ ఓటు వేసి ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసుకుందామన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్‌కుమార్, మండల కన్వీనర్ సంపత్‌కుమార్, ఏఎంసీ చైర్మన్ రాజారమేష్, ఎంపీటీసీ సభ్యుడు ఆనంద్‌కుమార్, నాయకులు శెట్టి అప్పాలు, అశోక్‌కుమార్, కొండలరావు, శెట్టి వెంకటరావు, పరుశురాం, అప్పలస్వామి, తిరుపతి, నర్సింగ్, రఘు, పూర్ణ, రామరావు, శివ, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.



నాయకులతో సమావేశమైన నియోజకవర్గ పరిశీలకులు శ్రీకాంత్‌రాజు

గూడెంకొత్తవీధి: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపే ధ్యేయంగా పార్టీనాయకులు, కార్యకర్తలు పనిచేయాలని పార్టీ పాడేరు నియోజకవర్గ పరిశీలకులు శ్రీకాంత్‌రాజు అన్నారు.ఆదివారం గూడెంకొత్తవీధి వచ్చిన ఆయన స్థానిక ఎంపీటీసీ సభ్యురాలు నాగమణి గృహంలో పార్టీ నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పార్టీ విజయానికి తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు బొబ్బిలి లక్ష్మణ్, ఎంపీపీ బోయినకుమారి, వైస్ ఎంపీపీలు ఆనంద్, దేముడు, సర్పంచ్ రామకృష్ణ ఎంపీటీసీ నాగమణి కృష్ణమూర్తి అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి జాతరకు సర్వం సిద్ధం



ధారకొండ ఘాట్ రోడ్‌లో ధారాలమ్మ ఆలయం



అమ్మవారి ఘటాలతో భక్తులు

సీలేరు: భక్తుల కోర్కెలు తీర్చే కల్పవల్లిగా పేరొందిన మన్యంతల్లి దారాలమ్మ జాతర ఉత్సవానికి సర్వం సిద్ధమైంది. ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఘటాలను ఊరేగించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు.

భక్తి శ్రద్ధలతో వేంపాడు నూకాలమ్మ పండగ

నక్కపల్లి : వేంపాడు గ్రామదేవత నూకాలమ్మ పండగను గ్రామస్తులు ఆదివారం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఆలయానికి వేంపాడు, కొత్తూరు, నెల్లిపూడి, ఉద్దండపురం తదితర గ్రామాల నుంచి వేలాది మంది తరలి వచ్చి అమ్మవారికి కానుకలు మొక్కుబడులు సమర్పించుకున్నారు. కమిటీ వారు ప్రత్యేకంగా క్యూలైన్లు ఏర్పాటు చేసి భక్తులకు అమ్మవారి దర్శనం కల్పించారు. ప్రతి ఏటా వేంపాడు నూకాలమ్మ పండగను కొత్త అమావాస్య ముందు రోజున అత్యంత ఘనంగా నిర్వహిస్తారు. ఆలయాన్ని సుందరంగా అలంకరించారు.

దోసలపాడులో బోనాలు

దోసలపాడులో అమ్మవారికి దోసలపాడు, చీడిక, కొత్తూరు గ్రామాలకు చెందిన మహిళలు బోనాలు సమర్పించారు. వందలాది మంది మహిళలు నెత్తిన బోనాలు పెట్టుకుని నడిచిరావడం ప్రత్యేకతను సంతరించుకుంది.

విస్తృతంగా వాహనాల తనిఖీలు



చట్టిలో వాహనాన్ని తనిఖీ చేస్తున్న పోలీసులు

చింతూరు: మండలంలోని చట్టిలో జాతీయ రహదారిపై ఆదివారం చింతూరు పోలీసులు విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఛత్తీస్‌గఢ్‌లో వరుస ఎన్‌కౌంటర్లతో పాటు ఎన్నికల కోడ్ అమల్లో ఉండడంతో ఎస్ఐ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈ తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా సోదాలు నిర్వహించడంతో పాటు అనుమానితుల వద్ద నుంచి పూర్తి వివరాలు సేకరించి పంపుతున్నారు. ఇటీవల పొరుగునే ఉన్న ఛత్తీస్‌గఢ్‌లో వరుస ఎన్‌కౌంటర్లలో 16 మంది మావోయిస్టులు మృత్యువాత పడిన ఘటనతో ఆంధ్రా, ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో భద్రతను ముమ్మరం చేశారు. ఈ నేపథ్యంలోనే ప్రధాన రహదారుల్లో విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నారు.